

# నిరుపేదలకు అండగా ఉంటా..

* **కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల రామ గౌడ్**

రాయపోల్, మే 04 : గ్రామాల్లో నిరుపేదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి సేవ చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల రామ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మాంతూర్ గ్రామానికి చెందిన పడిగే లక్ష్మి రాముల కూతురు నవ్య పెళ్లి వివాహానికి ఆయన ఆదివారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన వదువులకు పుస్తె మట్టలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా మండల వ్యాప్తంగా ప్రజలకు నిత్యవసర సరుకులు అందించి ఆదు కున్నామని పేర్కొన్నారు. తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహసహకారాలు అందించడమే ఏకైక లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తనకు ఇలాంటి పదవులు లేకున్నా ప్రజలే ముఖ్యమని. ఇందులో భాగంగానే నిరుపేదల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల రామా గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణకై సమ్మెకు సన్నద్ధం కావాలి

* **నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
* **హక్కులను కాలరాస్తున్న బీజేపీ నియంత పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి**
* **సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.భూపాల్**
* **ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు ప్రారంభం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 4 (సమయం న్యూస్) : నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.భూపాల్ పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులను టార్గెట్ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్న పద్ధతులకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును ప్రశ్నించే హక్కును ఉద్యోగ భద్రత హక్కులను జీతాలు పెంచే ఉన్న హక్కులను యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగస్తులు మీద ఉత్పత్తి పెరిగి కోటానుకోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. కార్మికులు ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికు ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. స్థూల జాతీయోత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తూ భారతదేశ అభివృద్ధిలో కార్మిక శ్రమ కీలకపాత్ర పోషిస్తుందని కానీ పాలకవర్గ విధానాల వల్ల శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. శ్రమకు విలువలేకుండా చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కోడ్ లు అమలు చేయకుండా ఆపాలనీ పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజాస్వామ్య హక్కులను కాపాడుట కోసం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ సిఐటియు నాయకులు రాజారావు వై.వెంకటేశ్వరరావు అబ్బాస్ గుగులోత్ సక్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్య తీరే వరకు పోరాటం ఆగదు

* **నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి, గుమ్మడిదల వాసుల ఆందోళన**

గుమ్మడిదల,మే 4,సమయం న్యూస్ : మా సమస్య తీరే వరకు ఈ పోరాటం ఆగదని ప్యారానగర్, నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదల వాసులు ఆందోళనలు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలో ప్యారానగర్ లో ప్రతిపాదిత డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 89 వ రోజుకు చేరుకున్నాయి. డంప్ యార్డ్ నిర్మాణం వద్దని గత 89 రోజుల నుంచి రైతు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని వారు వాపోయారు. ప్రజాభిప్రాయం కోరిన అధికారులకు గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మూకుమ్మడిగా డంప్ యార్డును వ్యతిరేకిస్తూ అనేక వినతులు ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వారు అన్నారు. మా సమస్య తీరే వరకు ఎట్టి పరిస్థితుల్లో ఈ పోరాటం ఆగదని వారు తెలిపారు. ప్రభుత్వం రైతుకే పెద్ద పీట వేస్తుందని చెబుతూనే రైతుల గోడును పట్టించుకోవడంలేదని, ఇకనైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి డంప్ యార్డ్ ను పూర్తిగా రద్దు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల రైతు జేఏసీ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మారెళ్ళ మోహన్ రావు గారికి

# 'సాయి పదరేణువు' అనే బిరుదు ప్రధానం!!

* **దత్తాత్రేయ అవతారుల దివ్య మూర్తుల ప్రాణప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక.**
* **శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్**





శివంపేట్ మే 4 (సమయం న్యూస్) : శివంపేట్ మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపిఠం ట్రస్ట్ సభ్యులు మారెళ్ళ మోహన్ రావు గారికి శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్ 'సాయి పదరేణువు' అనే బిరుదును ప్రధానం చేశారు. మారెళ్ళ మోహన్ రావు నాగారంలోని మా సాయి దర్బార్ దేవస్థాన అధినేత శ్రీ షిరిడి సాయి ని ప్రత్యక్షంగా దర్శించుకున్న సత్పురుషులు మహానుభావులు భారతదేశంలో గల దత్తాత్రేయావతార్ల దేవాలయాలు అన్ని, పిఠాపురం లోని శ్రీపాద వల్లభుల మందిరం, కురుపురం శ్రీపాద వల్లభ తపోవనం, గానుగాపురం సాక్షాత్తు దత్తాత్రేయ మందిరం, నరసోబా వాడి శ్రీ నరసింహ సరస్వతి మందిరం, హుమ్నాబాదులోని మాణిక్ ప్రభు మందిరం, గుజరాత్ లోని గిరినార్ సాక్షాత్తు దత్తాత్రేయ స్వామి నడగాడుతున్న సయాద్రి పర్వతం, మాహోర్ దత్తాత్రేయ దేవాలయం, షిరిడి సాయినాథ్ సమాధి మందిరం, పండలాపురంలోని పాండురంగ స్వామి మందిరం, ప్రతి దేవాలయంలో సాయిబాబా భక్త బృందము సుమారు 60 నుండి 70 తో కలిసి సందర్శించి అభిషేక అర్చన అనంతరం పల్లకి సేవలు నిర్వహించి మూడు రోజులపాటు అన్నదానము వస్త్రదానము చేశారు గతవారం చివరగా షిరిడి సాయి జన్మస్థలమైన పత్రి గ్రామాన్ని షిరిడి సాయి మందిరాన్ని దర్శించుకున్నారు. శ్రీ సాయి దర్బార్ లో ఇప్పటివరకు ప్రతినెల మూడవ ఆదివారం రోజున 250 అన్నదానాలు నిర్వహించి ప్రతినెల పేదల కాలనీలలోకి వెళ్లి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు గత 20 సంవత్సరముల నుండి నిరంతరంగా కార్యక్రమాలు పుస్తకావిష్కరణలు, ఎందరో సాయి భక్తులు గురువులు శ్రీ సాయి బాబాను దర్శించి ఆవిష్కరించడం జరిగింది. శ్రీ సాయి దర్బార్ లో నిరంతర వేదపటనము, రుద్రాభిషేకాలు సాయి భజనలు నిత్య హారతులు జరుపుతారు. అట్టి మారెళ్ళ మోహన్ రావు గారికి సాక్షాత్తు దత్త స్వరూపులైన శ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ యాదృచ్చికంగా మారేళ్ల మోహన్ రావు గారిని నీవు సాయి 'పదరేణువు' నీకు 'సాయిపదరేనువు' అనే బిరుదును ప్రధానం చేస్తున్నాను అని ఏఎస్ రావు నగర్ లోని విశ్వదామంలో శ్రీ మాటలు మోహన్ రావు గారిని స్వామీజీ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అలాగే గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ దంపతులు ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహీరాజ్ విశ్వమందిర పీఠాదిపతి గుంటూరు కరకంజాతములతో శ్రీ గురు పీఠంలో జూన్ 5 న నిర్వహించే దత్తాత్రేయ అవతారుల అద్భుత అద్వితీయ శాస్త్రోక్త దేవాలయాల్లో దివ్య మూర్తుల ప్రాణప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

* **డిజైర్ సొసైటీ వ్యవస్థాపకుడు రవిబాబు**

జిన్నారం, మే 4,సమయం న్యూస్ : హెచ్ఐవి పాజిటివ్ ఉన్న పిల్లలకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, దానితో వారి జీవన ప్రమాణం పెరుగుతుందని డిజైర్ సొసైటీ వ్యవస్థాపకుడు రవిబాబు అన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డిజైర్ సొసైటీలో ఆదివారం వేసవి శిబిరం రెండవ రోజు పలు రకాల ఆటోల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన పిల్లలకు ఓరాకిల్, యాష్టెక్ కంపెనీ వారు బహుమతులను అందజేశారు. సొసైటీలో 80 మంది హెచ్ఐవి పాజిటివ్ పిల్లలు ఉన్నారు. పిల్లలకు వారి తల్లిదండ్రులకు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. జూనియర్ కళాకారులు చేసిన పేరడీ పిల్లలను బాగా అలరించింది. యష్ ఫౌండేషన్ వారు పిల్లలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఫౌండేషన్ నిర్వహణకు నిర్వహణకు ప్రత్యూష ఫౌండేషన్ నిర్వాహకులు విరాళాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రైస్ ప్రిన్సిపల్ ఎం సుభాష్, పిల్లల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# కమ్యూనిస్టు యోధుడు "గురుప్రసాదరావు"కు ఘన వీడ్కోలు

* **భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు అభిమానులు**
* **జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర**
* **వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత**
* **నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మంత్రి తుమ్మల**
* **ఉత్తమ కమ్యూనిస్టు మానవతావాది గురుప్రసాద్: కూనంనేని**
* **అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి: తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 4(సమయం న్యూస్): సిపిఐ సీనియర్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ ప్రజాసంఘాల శ్రేణులు అభిమానులు న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎళ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందాగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు ప్రజల సందర్శనార్థం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై.ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాదరావు ఉత్తమ కమ్యూనిస్టు అని తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని మానవతా వాదిగా నిస్వార్థంగా పేదవర్గాల సేవలందించాడని అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం పరిసర మండలాల్లో రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్‌బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి.మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణదందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె.రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు తదితరులు వున్నారు.




## జీవన ఉపాధి కోల్పోయిన కుటుంబానికి అండగా నిలిచిన ఆటో కార్మిక సేవా సమితి

మందమర్రి, మే 04 సమయం న్యూస్: జీవన ఉపాధి కోల్పోయిన కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి అండగా నిలిచింది. పట్టణం లోని ఎమ్మెల్యే కాలనీకి చెందిన జూపాక నరసయ్య గత పది రోజుల క్రితం అకాల మరణం చెందారు. వారి ఇద్దరు పిల్లలు కూడా ఏడు సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు. వారి మరణంతో కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడం జరిగింది. వారి కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సేవా సమితి వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్, భూకాల సంతోష్, గోవిందుల శంకర్, గంగిపెల్లి అంజి, కోప్పుల సంజీవ్, కోశాధికారి గోశిక ప్రభాకర్, బొల్లు రవి, డైరెక్టర్లు బత్తిని రాజేష్, దుర్గం రాయమల్లు, దుర్గం రవి, ఎలగందుల శ్రీనివాస్, డొనేటర్లు నీరేటి శ్రీశైలం, బబ్బరి రవి, సంసాని దొరబాబు తదితరులు పాల్గొన్నారు.




## గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న అంతడుపుల నాగరాజు

మందమర్రి, మే 04 సమయం న్యూస్: మలి దశ తెలంగాణ ఉద్యమంలో తమ ఆట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన ప్రజా కవులను కళాకారులను గుర్తించి సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బిర్లా ప్లానెటోరియం లోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజు గద్దర్ ఐకాన్ అవార్డు 2025 ని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, నిర్వాహకురాలు అలేఖ్య ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డ్ అందుకున్న అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ

* **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04 సమయం న్యూస్: వానాకాలం వ్యవసాయ సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి శాస్త్రవేత్తలు సాగు విషయాలపై రైతు వేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలి పారు. ఇందు కొరకు జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి బృందంతో ఈ నెల 5న బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి లోని ప్రభుత్వ పాఠశాల, 16న హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామపంచాయతీ కార్యాలయం, 20న కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదిక, 27న మందమర్రి మండలం సారంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, జూన్ 4న తాండూర్ మండలం గంపలపల్లి ప్రభుత్వ పాఠశాల, 13న భీమారం మండలం పోతనపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ బృందంతో ఈనెల 8న నెన్నెల మండలం కర్జి గ్రామపంచాయతీ కార్యాలయం, 14న హాజీపూర్



మండలం టీకనపల్లి ప్రభుత్వ పాఠశాల, 23న కాసిపేట మండలం మల్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, 29న మందమర్రి మండలం పులిమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, జూన్ 6న తాండూర్ మండలం ద్వారకాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం, 11వ తేదీన భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నకిలీ విత్తనాలు, అధిక మోతాదులో ఎరువుల వినియోగం కారణంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల ద్వారా రైతు చైతన్య కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీజన్ సమయంలో రైతుల వద్దకే శాస్త్రవేత్తలను పంపించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపించడం జరుగుతుందని, రైతు వేదికల ద్వారా ప్రతి వారం శాస్త్రవేత్తలతో ముచ్చటించే కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.

## మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి..

* **మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి..**
* **అవకాశాలను అందిపుచ్చుకోవాలి**
* **అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి..**
* **గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి..**
* **లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి..**
* **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
* **డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ హాల్ లో గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం**
* **హాజరైన ప్రముఖ సినీ నటి రెజీనా కసాండ్రా**
* **పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు**

కరీంనగర్, మే 4, సమయం న్యూస్ : సహనానికి.. ఓర్పుకు మహిళలు మారుపేరూ అని, క్రమశిక్షణ పట్టుదల కృషి కఠోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.



డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఉన్న వీ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్ఎస్కే చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలనీ, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో అనాధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులు మహిళలు వృద్ధుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. కోతులు, కుక్కలకు మానవులతో అనుబంధం ఎక్కువగా ఉంటుందని వాటిపై దాడులు చేయకుండా సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలోని మహిళా మణులు అందరూ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు మరింత చైతన్యవంతులు కావాలని, పురుషుల ప్రోత్సాహం లేకుండానే అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా కృషి చేయాలని, ఆ దిశగా ప్రస్తుతం ముందడుగు పడుతున్నదని పేర్కొన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం చైతన్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్షలేకుండా డెమొక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆ సంస్థ గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభ పరిణామమని తెలిపారు. ఈ సందర్భంగా వారు సంస్థ ఫౌండర్ చైతన్య సినీనటి రెజీనా కసాండ్రా తదితరులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డెమొక్రటిక్ సంఘ ట్రస్ట్ ప్రియ రాజీవ్, ప్రతినిధి షేక్ ఆయుబ్ అడిషనల్ డి ఆర్ డిఓ సునీత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

* **సగరుల సమస్యల పరిష్కారానికి కృషి..**
* **కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**
* **కరీంనగర్ కలెక్టరేట్లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు**

కరీంనగర్ మే 4 సమయం న్యూస్: భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి పెట్టింది పేరు అని.. దీక్షకు సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం ఆధ్వర్యంలో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతినీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని పేర్కొన్నారు. సగర కులస్తుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని తద్వారా అనుకున్న పనిని సాధించి నిరూపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, మౌనిక సగర మాట్లాడుతూ సగర భగీరథ మహర్షి చరిత్రను వివరించారు. మహనీయుని స్మరణలో అందరూ ఉండాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేయడంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి సంపూర్ణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్యాంసుందర్, సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, నాయకులు కొల్లూరి బుచ్చయ్య, కుర్మిండ్ల మనుసుకేష్, మహిళా నాయకులు కట్ట విజయ, గుంటి భాగ్య, కట్ట రాజమ్మ, కట్ట వసంత, కట్ట సరమ్మ, కట్ట లత, కట్ట ఈశ్వరతో పాటు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా ప్రత్యేక చర్యలు

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04 సమయం న్యూస్: జిల్లాలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, రోడ్లు భవనాల శాఖ ఈఈ భవర్ సింగ్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి దిశగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో 6 వరసల రహదారికి భూమి పూజ చేయడం జరిగిందని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ ఎం 9 రంగపేట, వార్డ్ 17 బృందావన కాలనీ, వార్డ్ 4 రాజరాజేశ్వర కాలనీ, రోడ్ నం.17 సూర్య నగర్, వార్డు 3 లలో సిసి రహదారులు, మురుగు కాలువల పనులను ప్రారంభించడం జరిగిందని, హమాలివాడలోని హనుమాన్ ఆలయం సమీపంలో సిసి రహదారి, వార్డ్ 1 గాంధీనగర్ లో బిటి రహదారుల పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గాంధీనగర్ నుండి రాజీవ్ నగర్ వరకు 3 కోట్ల 58 లక్షల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో బిటి రహదారి నిర్మాణానికి, రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి శ్రీనివాస గార్డెన్ వరకు హైదరాబాద్, కరీంనగర్, చాందా రహదారిపై 251/9 నుండి 255/7 వరకు 16 కోట్ల 6 లక్షల రూపాయల వ్యయంతో 6 వరుసల బిటి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రహదారుల నిర్మాణం ద్వారా మంచిర్యాల పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఉండదని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను



పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంచిర్యాల పట్టణాన్ని అన్ని హంగులతో ఆధునికరించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబి చౌరస్తా సమీపంలో డా, శృతి గోలి బర్త్ రూట్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తొగుట కెజీబివి లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోగలరు

తొగుట. మే 4 (సమయం న్యూస్) తొగుట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 6 వ తరగతి ప్రవేశాల కోసం మే 25 వ తేది లోపు దరఖాస్తు చేసుకోగలరు.

కావలసిన వివరాలు:
ఆధార్ కార్డు జిరాక్స్,
ఐదవ తరగతి చదివినట్లుగా బోనఫైడ్ ,
బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,
రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (ఇటీవల దిగినవి)తో పాఠశాల లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

సెలెక్ట్ అయిన పిల్లల వివరాలు జూన్ 5th రోజున పాఠశాల వద్ద నోటీస్ బోర్డు పై display చేయబడతాయి అని పాఠశాల సోషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తెలియజేశారు.

వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు
7893163472,
7702379220

# ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04 సమయం న్యూస్: జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో



వైద్య రంగ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, కార్డియాలజీ, పల్మనాలజీ, జాయింట్ రీప్లేస్మెంట్, స్పైన్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఇన్ ఫర్టిలిటీ, చైల్డ్ కేర్, జనరల్, లేపరోస్కోపీ సర్జరీ, యూరాలజీ వంటి అనేక సంబంధిత వైద్య పరీక్షలు ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతం మెడికల్ హబ్ లాగా అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువలో అందించవచ్చని అన్నారు. మనలో ఉన్న సమస్య సాధారణంగా తెలియదని, పరీక్షలు నిర్వహించినప్పుడు బయటపడుతుందని, ఇలాంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, రెనే హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, సీనియర్ పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష ప్రశాంతం..

* **పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం..**
* **2914 మంది విద్యార్థుల హాజరు..**
* **61 మంది విద్యార్థులు గైర్హాజర్..**
* **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
* **జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్**
* **నీట్ పరీక్ష కేంద్రాల సందర్శన**

కరీంనగర్ మే 4 సమయం న్యూస్ : జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం గా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదని పేర్కొన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు.

# దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహనీయుడు భగీరథుడు

* **జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04 సమయం న్యూస్: తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి లభించడానికి కఠోర తపస్సు చేసి దివి నుండి గంగను భువికి తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరై, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సగరుని మునిమనవడు అయిన భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగను భువికి తీసుకువచ్చాడని చరిత్ర చెబుతుందని అన్నారు. సగరుని వంశస్థులు భవన నిర్మాణ పనులు చేపడతారని, ఉప్పు విక్రయదారులుగా, కార్మికులుగా ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో శిక్షణ అందించి, అవకాశాలు కల్పించడం జరుగు తుందని తెలిపారు. భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని సగర కులస్తులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవుఫ్ ఖాన్, సాంఘిక సంక్షేమాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సంతోష్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఈడి దుర్గాప్రసాద్, సంక్షేమ అధికారులు, భగీరథ వంశస్థులు, డి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారం లో వడగళ్ల వాన బీభత్సం

జిన్నారం, మే 4,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లోని పలు గ్రామాల్లో ఆదివారం వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం కారణంగా పొలాలలోని పంట రాలిపోయిందని రైతుల ఆవేదన వ్యక్తంచేశారు. పంట కోసే సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని వారు అన్నారు.వర్షం కారణంగా మామిడి తోటల్లో కాయలు రాలి, పగిలి పోయాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గడ్కరీతో కాకుంటే ప్రధాని మోదీతో ప్రారంభించుకోండి

* **ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విమర్శలు**

అంబర్ పేట, మే,4 (సమయం న్యూస్): అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్తనడకన సాగడంతో గత 8 ఏండ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. పక్కా ప్రణాళిక లేకుండా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టడం వల్ల వేలాది మంది విద్యార్థులు, స్థానిక ప్రజలు నరకం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం సర్వీసు రోడ్డు వేయకుండానే ఫ్లైఓవర్ ను అధికారికంగా ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చినప్పటికీ స్థానికులకు ఎలాంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. సర్వీసు రోడ్లు వేసిన తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కాకపోతే ప్రధాని మోదీతో ప్రారంభించుకున్నా తమకు అభ్యంతరం



లేదని స్పష్టం చేశారు. అంబర్ పేట లో 1.7 కిలోమీటర్ల పొడవు, నాలుగు లేన్లతో గోల్నాకలోని షాలేమ్ చర్చ్ వద్ద మొదలై..అంబర్ పేటలోని ముకరం హోటల్ వరకు ముగిసే నిర్మాణానికి రూ.415 కోట్లతో ఒక ఫ్లైఓవర్ ను నిర్మించారు. దీనిపై ఇప్పటికే రాకపోకలు సాగుతుండగా సోమవారం నాడు కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి తదితరులు అధికారికంగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోల్నాక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. ఫ్లైఓవర్ ఏర్పాటుతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.415 కోట్ల ఖర్చు కాగా.. అందులో భూ నిర్వాసితుల కోసం జీహెచ్ఎంసీ నిధులు రూ.192 కోట్లు ఉండగా దాదాపు రూ.323 కోట్ల నిధులు నేషనల్ హైవే అథారిటీ వెచ్చించిందని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ పనులను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ భూసేకరణలో జాప్యం, మతపరమైన నిర్మాణాల అడ్డంకి తదితర సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దీంతో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు దాదాపు 8 ఏండ్ల పాటు నత్తనడకన సాగాయని విమర్శించారు. పక్కా ప్రణాళికతో అధికారులు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులు నరకం అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ చే నంబర్ నుండి గోల్నాక వైపు సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్, బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి వర్ధంతి వేడుకలు

జిన్నారం, మే 4,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీలో జిన్నారం మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి థియేటర్ ఆవరణలో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నారం మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడగళ్ల వాన బీభత్సం..

* **రెండు మండలాల్లో రాళ్ల వర్షం.**
* **ఐకెపి కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం.**
* **ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం..**

రాయపోల్. మే 04: చేతి కందిన పంట కళ్ళముందే వడగండ్ల వాన వర్షం తోపాటు ఈదురు గాలులు రావడంతో దౌల్తాబాద్. రాయపోల్ మండల పరిధిలోని అయా గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పంట నేలరాలింది. దీంతో రైతు సంఘం పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వరి ధాన్యం కోసిన రైతులు ఐకెపి కేంద్రాలకు తరలించి వారం గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరగడంతో వడగండ్ల వానకు ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు కంటనీరు పెట్టుకుంటున్నారు. ఆరుగలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే తడిసిపోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఆరుగాలం కష్టపడి . వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి వరి పంట సాగు చేయగా నోట్లోకొచ్చే సమయానికి అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందని పలు గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియలో ఐకెపి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం పూర్తిగా నీళ్లలో నిండిపోయింది. చాలా గ్రామాల్లో ఐకెపి కేంద్రాల్లో పట్టాలు కప్పినప్పటికీ వడగండ్ల వానతోపాటు ఈదురుగాలి రావడంతో పట్టాలు కొట్టుకపోయి వరి ధాన్యం తడిసిపోయిందని రైతులు దిగాలు చెందుతున్నారు. వెంట వెంటనే కొనుగోలు చేస్తే తమకు ఈ పరిస్థితి ఉండేది కాదని




రైతులు వాపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతం చేయాలని చేయాలని రైతులు కోరుతున్నారు.





# గ్రేటర్ అభివృద్ధికి సి ఏం స్పెషల్ ఫోకస్

* **రాష్ట ప్రధానకార్యదర్శి కె రామకృష్ణ రావు**
* **గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి మెట్రో జలమండలి హెరిటేజ్ పనులను పరిశీలించిన సి ఎస్ రామకృష్ణ రావు**

హైదరాబాద్ మే 04(సమయం న్యూస్) : హైదరాబాద్ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టరని రాష్ట చీఫ్ సెక్రెటరీ కే రామకృష్ణ రావు అన్నారు. గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి, మెట్రో రైల్, వాటర్ వర్క్స్, హెరిటేజ్ పనులను పలు అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట ముఖ్యమంత్రి గారి స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు హైదరాబాద్ లో వివిధ శాఖ ల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాం. ఓల్డ్ సిటీ మెట్రో కు నిధుల కొరత లేదన్నారు.ఓల్డ్ సిటీ మెట్రో కు ఆస్తుల సేకరణ త్వరగా పూర్తి చేస్తానన్నారు. ఎస్ ఆర్ డి పి కింద జి హెచ్ ఎం సి నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనుల్లో స్పీడ్ పెంచాలని అధికారులను ఆదేశించి నట్లు పేర్కొన్నారు.



## నీట్ పరీక్ష ప్రశాంతం...

* **ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించని అధికారులు, కన్నీటి పర్యంతం అయిన విద్యార్థులు**

బోధన్ పట్టణం, మే 4, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని రెండు ముఖ్యమైన పరీక్షా కేంద్రాల్లో - గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో - ఆదివారం రోజున నిర్వహించిన 2025 నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్) ఎంట్రెన్స్ పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. అయితే, కొన్ని సంఘటనలు అక్కడ విద్యార్థుల ఆవేదనకు కారణమయ్యాయి. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో మొత్తం 432 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 10 మంది గైర్హాజరు అయ్యారు. ఇదే విధంగా, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సెంటర్‌లో కూడా 432 మంది విద్యార్థులకు పరీక్ష ఉండగా, 12 మంది గైర్హాజరు అయినట్టు అధికారులు తెలిపారు. మరోవైపు, ముగ్గురు విద్యార్థులు కొన్ని నిమిషాల ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి వచ్చారు. కానీ, నిబంధనల ప్రకారం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను ఎగ్జామ్ సూపరింటెండెంట్లు పరీక్షకు అనుమతించలేదు. ఈ నిర్ణయం వారికి తీవ్ర బాధను కలిగించింది. కన్నీటితో విలపించిన ఆ విద్యార్థులు పరీక్షకు మిస్ అయినందుకు తీవ్ర నిరాశ చెందారు. ఈ సంఘటన నీట్ ఎంట్రెన్స్ పరీక్షల ప్రాముఖ్యతను మరోసారి రుజువు చేసింది. విద్యార్థులు మరింత జాగ్రత్తగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనే అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# ఈదురు గాలులతో వడగండ్ల వాన

* **బీభత్సవంతో కుదేలైన రైతులు. లేచి పోయిన రేకులు కూలిన ఇండ్లు, విద్యుత్ స్తంభాలు.**

తొగుట. మే 4 (సమయం న్యూస్) : ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన తొగుట మండలం లోని గ్రామాలను అతలాకుతలం చేసి అనేక మందికి నష్టం మిగిల్చింది . బీభత్సవంగా ఈదురు గాలులు రావడం తో అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడటం , ఇండ్లు కూలిపోవడం ,పౌల్ట్రీ ఫామ్ ల పైన రేకులు లేసి పోయాయి , మరోవైపు రోడ్డు పక్కన ఉన్న పెద్ద చెట్లు విరిగిపడి ప్రయాణికుల రాకపోకలకు



అంతరాయం కలిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన వరి చేను వడగండ్లతో వడ్లు మొత్తం నేలరాలి రైతులు ఆందోళన చెందుతుంటే మరో వైపు వరికోసి ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి పోసిన వడ్లు సైతం అటు కప్పడానికి సరిపడ పాలిథిన్ కవర్లు లేకపోవడం తో గాలి వానకు తడిసి ముద్దుగా అయ్యాయి . మండలంలోని వెంకట్రావుపెట్ కి చెందిన పంది శ్యామయ్య పౌల్ట్రీ ఫామ్ పై రేకులు గాలివానకి లేచి పోవడంతో దాదాపు 5 లక్షల వరకు నష్టం కలిగిందని అలాగే ఎంగిలి సత్తయ్య పౌల్ట్రీ ఫామ్ కూడా రేకులు లేసి పోయాయి .లింగాపూర్ గ్రామానికి చెందిన గంగోల్ల నరేష్ ఇంటి పై రేకులు పూర్తిగా లేచిపోవడం తో చాలా నష్టం జరిగింది. తొగుట గ్రామానికి చెందిన ఎరుకలీ యాదయ్య ఇల్లు రేకులు లేసిపోవడం గోడలు కూలడం తో రోడ్డు మీదపడే పరిస్థితి అయింది అని బాధితులు ఏడుస్తూ సంబంధిత అధికారులు ప్రభుత్వానికి తెలియజేసి ఎలాగైనా మమ్మల్ని ఆదుకోవాలి అని కోరుతున్నారు.

# పెగడపల్లిలో ఘనంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

* **గ్రామస్థుల ఉత్సాహభరిత పాల్గొనింపు**

బోధన్ మండలం, మే 4, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలానికి చెందిన పెగడపల్లి గ్రామంలో పెగడపల్లి ప్రీమియర్ లీగ్ (పి పి ఎల్) సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాడు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు ఆత్మీయంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఈ టోర్నమెంట్‌ను



నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. యువతకు క్రీడాపట్ల ఆసక్తి పెంచేందుకు, సమాజంలో స్ఫూర్తిదాయక వాతావరణం కల్పించేందుకు ఈ టోర్నమెంట్ ఉపయుక్తమవుతుందన్నారు. ప్రారంభ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మద్ది సుదర్శన్, సర్పం పోత రెడ్డి, కమలాకర్, మేడి రవి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామ స్థాయిలో క్రికెట్ ప్రతిభ వెలుగులోకి రావాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## బోధన్ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా పసుపులేటి గోపి కిషన్ నియామకం

* **నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు**

బోధన్ పట్టణం, మే 4, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా పసుపులేటి గోపి కిషన్ నియమితులయ్యారని ఆదివారం జిల్లా బిజెపి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గోపి కిషన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ కి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడిపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, రంగారావు, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి ఇతర బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. “నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు మీ అందరికీ మిగిలిన జీవితానంతం రుణపడి ఉంటాను,” అని పసుపులేటి గోపి కిషన్ పేర్కొన్నారు. బోధన్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ జెండా ఎగిరే వరకు అహర్నిశలు శ్రమిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నియామకంతో బోధన్ పట్టణంలో బీజేపీ బలోపేతానికి మరింత బలం చేకూరనుంది.

## మూసి నది పై ముసారం బ్యాగ్ వద్ద చేపట్టిన బ్రిడ్జి పనులను పరిశీలించిన

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .రామ కృష్ణ రావు

* **అంతర్జాతీయ యవనికపై తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు**
* హైదరాబాద్ లో మే 7 నుంచి 31 వరకు వేడుకగా పోటీలు
* “ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే!” అనే స్లోగన్ తో ఈ ఈవెంట్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవనుంది.
* సుమారు 120 దేశాల నుండి కంటెస్టెంట్ లు ఈ మేగా ఈవెంట్ లో పాల్గొననున్నారు.
* ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక ఆకర్షణలు, మెడికల్, సేఫ్టీ టూరిజం, తెలంగాణ గ్రోత్ స్టోరీ , ఇతర ప్రత్యేకతలు ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక థీమ్స్ , టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించారు.
* మిస్ వరల్డ్ 2025 _ కార్యక్రమం ప్రయాణ ప్రణాళికలు, వేదిక
* 12.05.2025:బుద్ధిష్టు ఆధ్యాత్మిక పర్యటన

ఈ వేడుకలలో భాగంగా నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును, బుద్ధిష్ట్ థీమ్ పార్కును ప్రపంచానికి తెలియజేసేలా బుద్ధిష్టు ఆధ్యాత్మిక పర్యటన చేపడతారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే యువతులు బుద్ధవనం ప్రాజెక్టును మే 12న సందర్శిస్తారు.

* 12.05.2025:హైదరాబాద్ హెరిటేజ్ వాక్
* హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్ , లాడ్ బజార్ లలో “హెరిటేజ్ వాక్ “ నిర్వహిస్తారు.

13.05.2025: చౌమల్ల ప్యాలెస్ సందర్శన

* హైదరాబాద్ కే తలమానికంగా నిలుస్తున్న ప్యాలెస్ను సందర్శిస్తారు. అక్కడ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ను తిలకిస్తారు.

14.05.2025: వరంగల్ హెరిటేజ్ సందర్శన

* గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు.

14.05.2025: రామప్ప ఆలయ సందర్శన

* గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యం ను తిలకిస్తారు.

15.05.2025: యాదగిరి గుట్ట ఆలయ సందర్శన

* గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు.

15.05.2025: హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్

* గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు.

16.05.2025: మెడికల్ టూరిజం పై పరిచయం

* వివిధ దేశాల నుండి రో**గులను ఆకర్షించే ఉద్దేశ్యంతో మెడికల్ టూరిజం ను చేపడతారు.**
* హైదరాబాద్ లోని AIG హాస్పిటల్ లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్ కు గ్రూప్ _1 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హాజరవుతారు. హైదరాబాద్ లోని ఆధునిక ఆస్పత్రుల ప్రత్యేకతలను కాంటెస్టెంట్ లకు వివరిస్తారు.


16.05.2025: పిల్లల మర్రి వృక్ష సందర్శన

* గ్రూప్ _2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు.

16.05.2025: ఎక్స్పీరియం ఎకో పార్క్ సందర్శన

* గ్రూప్ _2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సాయంత్రం హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియన్ ఎకో పార్కును సందర్శిస్తారు.

17.05.2025: మిస్ వరల్డ్ ఆటల తుది పోటీలు




* మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీలలో పాల్గొంటారు.

17.05.2025: రామోజీ ఫిలిం సిటీ సందర్శన

* ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శిస్తారు.

18.05.2025: సేఫ్టీ టూరిజం

* మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్ ను పరిశీలిస్తారు.

18.05.2025: సచివాలయ సందర్శన

* మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే _ ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు.

20.05.2025 & 21.05.2025: కాంటినెంటల్ ఫినాలే

* మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లను కాంటినెంటల్ క్లస్టర్ ఆధారంగా స్ట్రీమ్ లైన్ చేసేందుకు
* రీజియన్ _ స్పెసిఫిక్ ఫాస్ట్ _ ట్రాక్ సెలెక్షన్స్ నిర్వహిస్తారు.

20.05.2025 లేదా 21.05.2025: ఐపీఎల్ మ్యాచ్ కు హాజరు

* ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కు గ్రూప్ _1 కంటెస్టెంట్లు హాజరవుతారు.
* 21.05.2025: తెలంగాణ కళాకారుల చే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్
* గ్రూప్ _2 కంటెస్టెంట్లు శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

22.05.2025: మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే

* మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు.

23.05.2025: H2H ఛాలెంజ్ ఫినాలే

* హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు.

24.05.2025: మిస్ వరల్డ్ టాప్ మోడల్ , ఫ్యాషన్ ఫినాలే & జ్యువెలరీ/ పెర్ల్ గది షో మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ ఫినాలే లో పాల్గొంటారు.

26.05.2025: బ్యూటీ విత్ ప్యాషన్

* బ్యూటీ విత్ ప్యాషన్ లో కాంటెస్టెంట్ లు పాల్గొంటారు.

31.05.2025: మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే

* మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే లోకాంటెస్టెంట్ **లు పాల్గొంటారు.**



## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

* **కాలనిని మరింత అభివృద్ధి చేసుకోవాలి : ఎమ్మెల్యే, ఎంపీ**

కుత్బుల్లాపూర్ మే5 సమయం న్యూస్ : ఈరోజు 125 గాజుల రామారం డివిజన్ షిర్డీ హిల్స్ లో సుమారు 1.10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాలనీ అభివృద్ధిలో కేవలం ప్రజా ప్రతినిధులది మాత్రమే పాత్ర కాదని, కాలనీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యమై పనిచేసినప్పుడే ఆ ప్రాంతం, ఆ కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, షిర్డీ హిల్స్ ప్రెసిడెంట్ పి.రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి జి.బాలకిషన్, జాయింట్ సెక్రటరీ వేణుగోపాల చారి, బ్రహ్మ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ నేతకు బెస్ట్ ట్రేడ్ యూనియన్ అవార్డు

= **అవార్డును బహుకరించిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్**



హైదరాబాద్ మే04( సమయం న్యూస్) : జీహెచ్ఎంసీ కార్మికులు, ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఐఎన్టీయూసీ గుర్తింపు పొందిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ అని ఆ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఐఎన్టీయూసీ 78వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ప్రకటించే బెస్ట్ ట్రేడ్ యూనియన్ అవార్డుకు ఈ సారి యూనియన్ కార్యదర్శి, జీహెచ్ఎంసీ అడ్వర్ టైజ్ మెంట్ వింగ్ ఉద్యోగి జీవన్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరఫ్ అవార్డును బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకముందే, వారి సమస్యలను ముందుగా తెల్సుకుని పరిష్కరించటంలో తమ యూనియన్ ముందుంటుందని, అందుకే తమ యూనియన్ కు చెందిన 35 మంది కార్మిక నేతలను శ్రామిక శక్తి అవార్డులు వరించాయని ఆయన వివరించారు. జీహెచ్ఎంసీ ఏళ్ల నుంచి కార్పొరేషన్ నే నమ్ముకుని విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గత బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాకముందు పర్మినెంట్ చేస్తామని ప్రకటించి, అధికారంలోకి రాగానే కార్మికులను మర్చిపోయిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు కార్మికుల సమస్యలను గుర్తించి, వారిని వీలైనంత వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యోగుల హెల్త్ కార్డు పరిమితిని రూ.15 లక్షలకు పెంచి, ఒక్కో ఉద్యోగికి సుమారు 150 గజాల ఇంటి స్థలాలను కేటాయించాలని కోరారు. దశాబ్దాలుగా జీహెచ్ఎంసీనే నమ్ముకుని జీవిస్తున్న శానిటేషన్ స్వీపర్లకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన సర్కారును కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు ఏవీఎస్ గాంధీ, కే. శివకుమార్, ఎల్. మెర్సీ, వై. యాదగిరి, కే. రాజు, జి. శ్రీనివాస్, ఎం. రామకృష్ణ, కే. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మే 04(సమయం న్యూస్) : ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్నవైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, అన్నారు. ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ అభివృద్ధికి సి ఏం స్పెషల్ ఫోకస్...

* **రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె రామకృష్ణ రావు**
* **గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి మెట్రో జలమండలి హెరిటేజ్ పనులను పరిశీలించిన సి ఎస్ రామకృష్ణ రావు**



హైదరాబాద్ మే 04( సమయం న్యూస్) : హైదరాబాద్ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ పోకస్ పెట్టారాణి రాష్ట చీఫ్ సెక్రెటరీ కే రామకృష్ణ రావు అన్నారు. గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి, మెట్రో రైల్, వాటర్ వర్క్స్, హెరిటేజ్ పనులను పలు అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట ముఖ్యమంత్రి గారి స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు హైదరాబాద్ లో వివిధ శాఖ ల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాం. ఓల్డ్ సిటీ మెట్రో కు నిధుల కొరత లేదన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో కు ఆస్తుల సేకరణ త్వరగా పూర్తి చేస్తానన్నారు. ఎస్ ఆర్ డి పి కింద జి హెచ్ ఎం సి నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనుల్లో స్పీడ్ పెంచాలని అధికారులను ఆదేశించి నట్లు పేర్కొన్నారు. మూసారాంబాగ్ ఫ్లైఓవర్ ను పరిశీలించాం. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. జలమండలి నిర్మించిన STP లు అన్ని త్వరలో అందుబాటులో కి తేనున్నట్లు వివరించారు. మిస్ వరల్డ్ పోటీను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా తీసుకుందన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నాం. టూరిజం శాఖ తో ఇతర అన్ని శాఖలు సమన్వయం చేసుకొని మిస్ వరల్డ్ పోటీలు సక్సెస్ చేయనున్నట్టు సి ఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సి ఎస్ ముందుగా బంజారా హిల్స్ జి వికె మాల్ వద్ద 5 కోట్ల వ్యయం తో చేపట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు ఓల్డ్ సిటీ మెట్రో అలైన్ మెంట్ దారుషిఫా వద్ద మెట్రో అలైన్ మెంట్ సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి సి ఎస్ కు వివరించారు.. అక్కడా నుండి హుస్సేన్ ఆలమ్ వద్ద హెరిటేజ్ హుస్సేన్ ఆలమ్ లో ఉన్న ఖుర్షీద్ ఝా దేవిడి హెరిటేజ్ భవనం హెచ్ఎండిఏ నిధులతో కన్సర్వేషన్ రెస్టోరేషన్, మరమ్మత్తులు పనులను సిఎస్ పరిశీలించారు. ఫలక్నుమా అర్ ఒ బి పనులను పరిశీలించి ఆగస్టు నెల వరకుపూర్తి చేయాలని అధికారులను ఆదేశించించారు అక్కడనుండి సైదాబాద్ మీదుగా మూసి నది పై ముసారం బాగ్ వద్ద నిర్మించే బ్రిడ్జి పనులను పరిశీలించిన పిదప అడ్డక నుండి అంబర్ పేట్ లో జలమండలి ద్వారా చేపట్టిన యస్ టి పి నీ పరిశీలించి వేగవంతంగా పూర్తిచేయాలని జలమండలి ఎం డి నీ ఆదేశించారు. సి ఎస్ వెంట ఏం ఏ యు డి సెక్రెటరీ ఇలాంబర్ధి, హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్పరాజ్ అహ్మద్, జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్, మెట్రో ఎం డి ఎన్ వి ఎస్ రెడ్డి జలమండలి ఎం డి అశోక్ రెడ్డి జి హెచ్ ఎం సి ప్రాజెక్టు, మెయింటేనెన్స్ సి ఈ లు భాస్కర్ రెడ్డి, సహదేవ్ రత్నాకర్, ప్రాజెక్టు ఈ ఈ లు బి ఎల్ శ్రీనివాస్, రోహిణి, చార్మినార్ జోనల్ యస్ ఈ మహేశ్వర్ రెడ్డివ కులీ కుతుబ్షా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు సికింద్రాబాద్ చార్మినార్ జోనల్ కమిషనర్ లు రవి కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండమే04(సమయం న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ..ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తె తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# నేటి నుండి కొండాపూర్ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

* **రెండు రెవెన్యూ బృందాల నియామకం**
* **ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సదస్సులు**
* **అందుబాటులో హెల్ప్ డెస్క్, వెరిఫికేషన్ బృందాలు**
* **కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి**



సంగారెడ్డి మే04(సమయం న్యూస్) : ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాతిపదికన జిల్లాలోని కొండాపూర్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సదస్సుల నిర్వహణ కోసం రెండు రెవెన్యూ బృందాలను నియమించామని అన్నారు. ఈ బృందాలు షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ప్రతి రోజు ఒక్కో బృందం, ఒక గ్రామం చొప్పున రోజుకు రెండు గ్రామాలలో సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి సహకారం అందించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ బృందాలను, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరిపేలా వెరిఫికేషన్ బృందాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. భూ సమస్యలు కలిగిన రైతులు, ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన తెలియజేశారు.



# ఖరీదైన కారు అడ్డా గా కూల్ వాటర్ పంపిణీ

హన్మకొండ మే04( సమయం న్యూస్) : మన మనసులో ఒకరికి సాయం చేయాలని అనుకుంటే ఏ విధంగానైనా సాయం చేయచ్చు... ఇలానే అనుకున్నారు ఓ ఇద్దరు మిత్రులు శంకర్, లోకేష్...... వారికి వచ్చిన ఆలోచనను ఆచరణలో పెట్టారు... అంతే... ఈ దేశ వ్యాప్తంగా నిట్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగానే... ఈ ఇద్దరు మిత్రులు...ఓ ఖరీదైన కారు వెనుక భాగంలో కూల్ వాటర్ క్యాన్లను ఏర్పాటు చేసుకొని మండుటెండలో నీట్ పరీక్ష వ్రాసేందుకు సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు వచ్చిన అభ్యర్థులు, వారితో పాటు అభ్యర్థులతో వచ్చిన తల్లిదండ్రులకు అలాగే పాదచారులకు చల్లని మంచి నీటిని అందిస్తూ నీట్ పరీక్ష కేంద్రానికి వచ్చిన వారికి దాహార్తి తీర్చారు.

# 28 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



సూర్యాపేట మే04( సమయం న్యూస్) : రాష్ట్ర నీటిపారుదల పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదివారం కోదాడ శాసనసభ్యుని క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఆరుగురు అభ్యర్థులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవెన్యూ శాఖ నందు ఐదుగురు అభ్యర్థులకు వైద్య ఆరోగ్య శాఖ నందు ఒక అభ్యర్థికి ఈరోజు మంత్రి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ నందు కాంట్రాక్టు పద్ధతిన మెరిట్ ఆధారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి పేర్కొన్నారు ఉద్యోగంలో నిజాయితీగా పనిచేయాలని ఉద్యోగము పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

జయశంకర్ భూపాల్ పల్లి మే04( సమయం న్యూస్) : ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది. ఆయన మహాతపస్విగా, ప్రజల క్షేమం కోసం గంగా నదిని భూలోకానికి తీసుకురావడంలో చేసిన అశ్రాంత ప్రయాసల ఫలితంగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం, ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అథిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహర్షి భగీరథ సేవలను స్మరించుకున్నారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహర్షి భగీరథ సేవా దృక్పథం మరియు ప్రజల పట్ల ఉన్న బాధ్యతా భావాన్ని మన జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మహర్షి భగీరథ ఆశయాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, సగర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సత్యవతి కృష్ణ, సగర యువజన సంఘము జిల్లా

# గ్రేటర్ అభివృద్ధికి సి ఏం స్పెషల్ ఫోకస్

* **రాష్ట ప్రధానకార్యదర్శి కె రామకృష్ణ రావు**
* **గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి మెట్రో జలమండలి హెరిటేజ్ పనులను పరిశీలించిన సి ఎస్ రామకృష్ణ రావు**

హైదరాబాద్ మే 04( సమయం న్యూస్) : హైదరాబాద్ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ పోకస్ పెట్టరని రాష్ట చీఫ్ సెక్రెటరీ కే రామకృష్ణ రావు అన్నారు. గ్రేటర్ లో ఎస్ ఆర్ డి పి, మెట్రో రైల్, వాటర్ వర్క్స్, హెరిటేజ్ పనులను పలు అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట ముఖ్యమంత్రి గారి స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు హైదరాబాద్ లో వివిధ శాఖ ల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాం. ఓల్డ్ సిటీ మెట్రో కు నిధుల కొరత లేదన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో కు ఆస్తుల సేకరణ త్వరగా పూర్తి చేస్తానన్నారు. ఎస్ ఆర్ డి పి కింద జి హెచ్ ఎం సి నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనుల్లో స్పీడ్ పెంచాలని అధికారులను ఆదేశించి నట్లు పేర్కొన్నారు.

# దయాళ్ 'వర్క్ ఎథిక్' సూపర్: దినేశ్ కార్తీక్



చెన్నై సూపర్ కింగ్స్‌పై 2 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. యశ్ దయాళ్ చివరి ఓవర్‌ను అద్భుతంగా సంధించాడు. ధోనీని ఔట్ చేసి ఆర్సీబీ గెలుపులో కీలక పాత్ర పోషించాడు. యశ్ బౌలింగ్ ప్రదర్శనపై ఆర్సీబీ మెంటార్ దినేశ్ కార్తీక్ (Dinesh Karthik) ప్రశంసల వర్షం కురిపించాడు. మ్యాచ్ అనంతరం యశ్ 'వర్క్ ఎథిక్'పై డీకే మాట్లాడాడు. ''వర్క్ ఎథిక్.. చాలా మంచి పదం. భారత్‌లో అత్యుత్తమ ఆటగాళ్లలో యశ్ దయాళ్ కూడా ఉంటాడు. యువ క్రికెటర్లలో మీరు ఓ విషయం గమనించి ఉంటారు. వారు తెరవెనుక చాలా కష్టపడి పనిచేస్తారు. యశ్ చాలా శ్రద్ధగా పనిచేసే క్రికెటర్. జట్టు సమావేశానికి వచ్చినప్పుడు ఓ కాగితం తీసుకొచ్చి ఏం చేయాలనుకుంటున్నాడో రాసుకునేవాడు. అమలు చేయడంలో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురు కావచ్చు. ప్రయత్నం చేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గడు. ఎప్పుడూ తనకంటూ ప్రణాళికలు ఉంటాయి. ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉండటం వల్లే అతడిని రిటైన్ చేసుకొన్నాం'' అని దినేశ్ కార్తీక్ వెల్లడించాడు.

*** దయాళ్‌ను పొగడటం వారికి నచ్చకపోవచ్చు: ఇయాన్ బిషప్**

''ఈ కుర్రాడి గురించి నేనొక స్టోరీ చెబుదామనుకుంటున్నా. ఓ షాపింగ్ మాల్‌లో అతడిని కలిశా. నా దగ్గరకు వచ్చి పరిచయం చేసుకున్నాడు. కెరీర్ ఎలా సాగుతోంది? అని అడిగా. పెద్దగా సంతోషం ఏమీ లేదని బదులిచ్చాడు. రెండేళ్ల కిందట జరిగిన ఘటన నుంచి కోలుకుని ముందుకు సాగాలని ప్రతి కామెంటేటర్ చెప్పినవారే. నేనుకూడా అదే సలహా ఇచ్చా. దానికి స్పందిస్తూ 'యస్ సర్' అన్నాడు. సీఎస్కేతో మ్యాచ్‌లో తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ.. గొప్పగా పోరాడాడు. యశ్‌ను పొగడటం సీఎస్కే ఫ్యాన్స్‌కు నచ్చకపోవచ్చు. గతేడాది ఆ జట్టు ప్లేఆఫ్స్‌నకు వెళ్లకుండా యశ్ అడ్డుగా నిలిచిన సంగతి వారికి గుర్తుండే ఉంటుంది'' అని విండీస్ క్రికెట్ దిగ్గజం ఇయాన్



## అసలైన ఛాంపియన్.. : విరాట్ స్ట్రైక్‌రేట్‌పై ఇర్ఫాన్ పఠాన్

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్‌లోకి దూసుకెళ్లింది. 11 మ్యాచుల్లో ఎనిమిది విజయాలు సాధించిన ఆర్సీబీ దాదాపు నాకౌట్ దశకు చేరుకున్నట్లే. ప్రస్తుతం 505 పరుగులు చేసిన కోహ్లీ ఆరెంజ్ క్యాప్ రేసులో ముందున్నాడు. అతడి స్ట్రైక్‌రేట్‌పై చాలా విమర్శలు వస్తున్నాయి. కోహ్లీ ఆటతీరు టీ20లకు పనికిరాదనే వ్యాఖ్యలూ వచ్చాయి. అయితే, వాటిని భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కొట్టిపడేశాడు. సీఎస్కేపై కోహ్లీ కేవలం 33 బంతుల్లోనే 62 పరుగులు చేశాడు. ''ఇప్పటి వరకు ప్రతి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ యాంకర్ పాత్ర పోషించాడు. అంతకుముందు వరకు కనీసం 100 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు రాబట్టాడు. అతడు దూకుడుగా ఆడాలంటే ఆడేస్తాడు. సీఎస్కేపై 187 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. తెల్ల బంతి క్రికెట్‌లో అతడు నిజమైన ఛాంపియన్. దూకుడుగా ఎలా ఆడాలో తెలుసు. నిలకడగా ఏ విధంగా పరుగులు రాబట్టాలో కోహ్లీకి బాగా తెలుసు'' అని ఇర్ఫాన్ పోస్టు పెట్టాడు.




## రెడ్‌రోజ్‌తో పోజు



చి.ల.సౌ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ రుహానీ శర్మ.. తన అందం, అభినయంతో తెలుగు కుర్రాళ్ల హృదయాలను దోచేసింది. హిట్: ఫస్ట్‌కేస్, డర్టీ హరీ, నూటొక్క జిల్లాల అందగాడు, హర్ చాప్టర్ 1, సైంధవ్, ఆపరేషన్ వాలంటైన్, శ్రీరంగనీతులు, లవ్‌మూవీ వంటి సినిమాలు చేసి మెప్పించింది. అయితే ఫస్ట్‌మూవీతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈఅమ్మడు ఆతర్వాత సరైన క్రేజ్‌మాత్రం సొంతం చేసుకోలేదు. టాలీవుడ్‌లో అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ బ్యూటీ బాలీవుడ్‌లోనూ తన అదృష్టం పరీక్షించుకుంది. ప్రస్తుతం ఈఅమ్మడు తమిళ్ 'మస్క్' మూవీ షూటింగ్‌లో బిజీగా ఉంది. ఇక ఈ వయ్యారి భామ సోషల్ మీడియాలో అందాలతో పిచ్చెక్కిస్తోంది. రెగ్యులర్ గా క్రేజీ ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా రెడ్‌రోజ్‌ఫ్లవర్‌తో కెమెరాకు పోజులిచ్చింది. ఈ గ్లామరస్ పిక్స్‌నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఏ శిల్పి చెక్కాడో 'రుహానీ శర్మ' లాంటి అందాన్ని' అంటూ ఫ్యాన్స్‌పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

## రూ.100 కోట్లకు చేరువలో

శైలేష్ కొలను దర్శకత్వంలో నేచురల్ స్టార్ నాని నటించిన హిట్ 3 సినిమా బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతోంది. ఫస్ట్‌డే భారీ ఓపెనింగ్స్ రాబట్టిన ఈ మూవీ రెండోరోజు కూడా సత్తా చాటింది. తాజాగా మూడోరోజు కలెక్షన్స్ వివరాలను మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు తాజాగా ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. 3 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.82 కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించినట్లు వెల్లడించారు. యూఎస్‌లోనూ 1.7 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు తెలిపారు. అయితే చిత్ర యూనిట్ అంచనాలకు మించి కుటుంబ ప్రేక్షకులు రావడం, వారి స్పందనను చూసి దర్శకుడు, నిర్మాతలు సర్‌ప్రైజింగ్‌గా ఫీల్ అవుతున్నారు. కాగా.. వీకెండ్ ముగిసేసరికి రూ.100 కోట్ల మార్క్ ను చేరుకునే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాలో నాని పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా అర్జున్ సర్కారుగా తన పాత్రలో నాని అద్భుతంగా నటించాడు. కీలక సన్నివేశాల్లో ఆయన అభినయం మొత్తం సినిమాకే మెయిన్ హైలైట్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించాడు. వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం మే 1న విడుదలైన సంగతి తెలిసిందే.



## అవనిగా త్రిష




మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ఠ కాంబినేషన్ లో రాబోతున్న మూవీ 'విశ్వంభర'. ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఈమూవీకి ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. ఆషిక రంగనాథ్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా, అశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో బిజీగా ఉంది. కాగా ఇవాళ త్రిష బర్త్‌డే సందర్భంగా మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేశారు. ఇందులో త్రిష 'అవని'గా కనిపించనున్నారని చెప్పి.. లుక్‌ను రివీల్ చేశారు. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించింది. ఇక ఈ చిత్రం అధికారిక విడుదల తేదీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'ఈటీవీ విన్' కొత్త కథ: నరేశ్ నటించిన 'పెంకుటిల్లు' ఎలా ఉందంటే?




'కథాసుధ' పేరిట ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఈటీవీ విన్' ఈ ఆదివారం విడుదల చేసిన షార్ట్‌ఫిల్మ్ 'పెంకుటిల్లు'. నరేశ్, మణి చందన, నందకిశోర్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు సతీశ్ వేగేశ్న తెరకెక్కించారు. మరి, ఈ పెంకుటింట్లో ఏముంది? ఓ పల్లెటూరికి చెందిన జానకి రామయ్య (నరేశ్), ఆయన భార్య శారద (మణి చందన) ప్రశాంత వాతావరణంలో పూర్వికులు నిర్మించిన పెంకుటింట్లో నివసిస్తుంటారు. వీరి సంతానమైన శేఖర్, స్వప్న వివాహానంతరం పట్టణంలో స్థిరపడతారు. తల్లీదండ్రులనూ అక్కడికే తీసుకెళ్లాలని నిర్ణయించుకుని సొంతింటికి వస్తారు. ఆ ఇంటిని అమ్మేద్దామని పేరెంట్స్‌తో చెబుతారు. శారద అందుకు నిరాకరిస్తుంది. పెళ్లయ్యాక ఆ ఇంట్లో అడుగుపెట్టిన శారదే అంతగా బాధ పడితే.. అక్కడే పుట్టి, పెరిగిన జానకి రామయ్య పరిస్థితేంటి? తల్లీదండ్రుల మాట కాదని శేఖర్, స్వప్న ఇల్లు విక్రయించారా? 'ఉత్తరం', 'వెండిపట్టీలు', 'ట్రింగ్ ట్రింగ్'.. ఇలా 'కథాసుధ' సిరీస్‌లో దర్శకుడు సతీశ్ వేగేశ్న తెరకెక్కించిన కథలు పల్లె నేపథ్యంతో ముడిపడినవే. నాటి జ్ఞాపకాలు గుర్తుచేస్తూనే సందేశం ఇచ్చే ప్రయత్నం చేశారు. అదే కోవకు చెందింది ఈ 'పెంకుటిల్లు'. ఇల్లేకాదు చెట్లు, జంతువులతో పల్లె వాసులు ఎంతగా మమేకమవుతారో.. వాటికి దూరం కావాల్సి వస్తే ఎంతగా బాధపడతారో జానకి రామయ్య, శారద పాత్రల ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారు. ఈతరం వారి ఆలోచనా ధోరణి ఎలా ఉంటుందో శేఖర్, స్వప్నలతో తెలియజేసే ప్రయత్నం చేశారు. ఇల్లు అమ్మాలని పిల్లలు చెప్పిన క్షణం నుంచి రామయ్య దంపతులు లోలోపల మథనపడడం ప్రేక్షకుడిని భావోద్వేగానికి గురిచేస్తుంది. 'పెళ్లయ్యాక నాకోసం మీ ఇంటిని విడిచి వచ్చావు. ఇప్పుడు పిల్లల కోసం ఈ ఇంటిని విడిచి వెళతాం' వంటి సంభాషణలు హత్తుకుంటాయి. పిల్లలు వద్ద ఉండడానికి ఇబ్బందేంటనే రామయ్య ప్రశ్నకు శారద ఇచ్చిన సమాధానం ఆలోచింపజేస్తుంది. నేపథ్య సంగీతం ఆయా సన్నివేశాలకు బలాన్ని చేకూర్చింది. ఈ లఘు చిత్రం నిడివి: దాదాపు 30 నిమిషాలు



''

శ్రీముఖి అద్భుతమైన నలుపు మరియు బంగారు రంగు దుస్తులు ధరించి, చాలా రాజరికంగా కనిపిస్తుంది

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.